## ప్రశాంతంగా ప్రవేశ పరీక్షలు



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

పెద్దపల్లిరూరల్, ఏప్రిల్28: మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు ఆదివారం పరీక్షలు నిర్వహించారు. పరీక్షల నిర్వహణకు జిల్లాలో ఐదు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 1263 మంది విద్యార్థులు రిజిష్టర్ చేసుకోగా 1140 మంది విద్యార్థులు హాజరయ్యారని, 123 మంది గైర్హాజరు అయ్యారని జిల్లా అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. ఆయన వెంట ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనర్సయ్య ఉన్నారు.

## 'కొప్పుల' గెలుపు ఖాయం

వెల్గటూర్, ఏప్రిల్ 28: కార్మిక నాయకుడు, పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు ఖరారైందని పార్టీ ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి రఘువీర్‌సింగ్ పేర్కొన్నారు. వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేటలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో వెల్గటూర్, ఎండపల్లి మండలాల ముఖ్య కార్యకర్తలతో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్మిక, కర్షక నాయకుడు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా గెలుపు ఖాయమైందని, మెజార్టీ కోసం ప్రతి కార్యకర్తా సైనికుడిలా పని చేయాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూనే.. ఈ నాలుగు నెలల పాలనలో కాంగ్రెస్ చేసిన మోసాలను గడపగడపకూ చేరవేయాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సింహాచలం జగన్, ఎంపీపీ కునమల్ల లక్ష్మి, నాయకులు గాజుల మల్లేశం, పత్తిపాక వెంకటేశ్, ఏలేటి కృష్ణారెడ్డి, గూడ రాంరెడ్డి, గోలి రత్నాకర్, ఏలేటి చంద్రారెడ్డి, జూపాక కుమార్, రియాజ్, పోడేటి రవి, బిడారి తిరుపతి, నైనాల అజయ్, కుమ్మరి వెంకటేశ్, సత్తయ్య పాల్గొన్నారు.

**ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ కందునూరి స్వామి S/o. రాజయ్య మరియు శ్రీమతి. కందునూరి స్వప్న @ దేవిక భర్త స్వామి గార్లు, భూంనగర్ లొకాలిటీ లో గల Semi Finished RCC Roofed Ground Floor, సర్వే నెంబరు: 680 కి. సంబంధించిన 242-00 Sq. Yrde, H.No.4-3-243/1కి, సమీపంలోని పెద్దపల్లి V/o. పెద్దపల్లి (M) లో గల ఆస్తిని శ్రీమతి, కుంచాల విజయ లక్ష్మి భర్త: రాజా రమేష్ గారి వద్ద నుండి Regd. Sale Deed No.8794/2019 Dt:30-09-2019 ద్వారా కొనుగోలు చేసి ఉంటిరి. శ్రీమతి కుంచాల విజయ లక్ష్మి గారు అట్టి ఆస్తిని ముత్యాల రాజమల్లు మరియు ముత్యాల జ్యోతి గారి వద్ద నుండి Regd Sale Deed No.7684/2018, Dt:20-09-2018 ద్వారా పొంది ఉంటిరి. శ్రీమతి ముత్యాల జ్యోతి అట్టి ఆస్తిని ముత్యాల సదానందం గారి వద్ద నుండి Regd. Sale Deed No.4741/2008 Dt:16-12-2008 ద్వారా కొనుగోలు చేసి ఉంటిరి. శ్రీ ముత్యాల సదానందం మరియు ముత్యాల రాజమల్లు అట్టి ఆస్తిని తమ తండ్రి ఐన ముత్యాల కనకయ్య గారి వద్ద నుండి, Regd. Gift Deed No.2990/2005, 2991/2005 Dt:24-06-2005 ద్వారా పొంది ఉంటిరి . ముత్యాల కనకయ్య గారు Regd. Sale Deed No.302/2001 Dt:02-02-2001 ద్వారా అట్టి ఆస్తిని GPA Holder of E .Yellaiah వద్ద నుండి పొంది ఉంటిరి. శ్రీమతి. కుంచాల విజయ లక్ష్మి నా క్లయింట్ స్వామి మరియు శ్రీమతి స్వప్న గారికి Registration సమయమున అన్ని Original లింక్ డాకుమెంట్స్ ను స్వాధీనపరిచి ఉంటిరి. కానీ లింక్ డాక్యుమెంట్ Original Regd. Sale Deed No. 302/2001 Dt:02-02-2001 సుల్తానాబాద్ బస్టాండ్ నుండి తేదీ: 29-02-2024 Bus లో పోవుచుండగా ఎక్కడో పడిపోయి ఉన్నది. దీనికి సంబంధించి నా క్లయింట్ పోలీస్ స్టేషన్ సుల్తానాబాద్ లో కంప్లైంట్ చేసి ఉంటిరి. కావున Original Link Document No.302/2001 Dt: 02-02-2001 ఎవరికైనా దొరికినచో దిగువ తెలుపబడిన అడ్రస్ కి 7 రోజులలో అందచేయగలరు, మరియు ఇట్టి ఆస్తి పై ఎవరికైనా ఎలాంటి అభ్యంతరములు కానీ ఆక్షేపణలు కానీ ఉన్నచో ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజులలో తెలియజేయ గలరు మరియు తరువాత వచ్చు అభ్యంతరములు చెల్లనేరవు.

ఇట్లు: సం/- S.V.RAMA DEVI, Advocate,
Flat No.503, Aditya Towers, Shankargunj,
Peddapalli Cell: 9963151859

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899
NT-311840-All

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194


## ఏఐటీయూసీ కార్యకర్తలకు శిక్షణ

గోదావరిఖని, ఏప్రిల్ 28: కార్మిక చట్టాలు, సంక్షేమం, సంస్థ మనుగడ కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్యకర్తలు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు యూని యన్ ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ తెలిపారు. గోదావరిఖని ఎల్లందు క్లబ్‌లో ఏఐటీయూసీ కార్యకర్తలకు ఆదివారం శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఆయన పాల్గొని మాట్లాడారు. సంస్థలో పాత తరం కార్మికులు ఉద్యోగ విరమణ పొందిన తర్వాత నూతనంగా యువ కార్మికులు చేరుతున్నారని తెలిపారు. కార్మిక చట్టాలు, సంక్షేమ పథకాల అమలు, సంస్థ మనుగడ పై అవగాహన కోసం శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్మిక హక్కుల సాధన కోసం సాధించుకున్న హక్కులను అమలు చేసే విధానంలో యాజమాన్యంతో ఎలా వ్యవహరించాలి తదితర అం శాలపై శిక్షణ తరగతుల్లో కార్యకర్తలకు వివరించడం జరుగుతుందన్నారు. సమాజ పరిణామ క్రమం మార్క్సిస్టు మూల సూత్రాలు అనే అంశంపై రాష్ట్ర అధ్యక్షులు యూసఫ్ మేడే విశిష్టత కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సవాళ్లు, నాయకత్వ లక్షణాలు, కార్మిక చట్టా లు, కోడ్‌లు, నష్టాలు అనే అంశాన్ని కార్యదర్శి సింగు నర్సింహారావు, సింగరేణిలో హక్కుల సాధన కోసం పోరాటాలపై అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య వివరించారు. యాస శ్రీనివాస్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. సాబీర్ పాషా, మడ్డి ఎల్లా గౌడ్, ఆరెల్లి పోచం, రంగు శ్రీనివాస్, మాదన మహేశ్, సంకె అశోక్, సతీశ్‌బాబు తదితరులు తమ సదేశాన్నిచ్చారు.

## మేడే స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి

రామగిరి, ఏప్రిల్ 28ః మేడే స్ఫూర్తితో కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని ఐఎఫ్‌టీయూ ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న పిలుపునిచ్చారు. ఆర్జీ-3 సెక్యూరిటీ గార్డుల ఆఫీసు వద్ద మేడే పోస్టర్ ఆవిష్కరించారు. మేడే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను తిప్పికొట్టేందుకు మరోమారు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో రమేశ్, వినోద్, శ్రీను, తిరుపతి, రాజు ఉన్నారు.

## కొనుగోలు కేంద్రంలో వడ్లు చోరీ



వడ్లు చోరీకి గురైన స్థలం

ఓదెల, ఏప్రిల్ 28: ఓదెలలో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంలో పోసిన వడ్లు శనివారం రాత్రి చోరీకి గురైనట్లు రైతు రాంనేని మృత్యుంజయం తెలిపారు. మూడు రోజుల క్రితం వరి కోసి 30క్వింటాళ్ల వడ్లను కొనుగోలు కేంద్రానికి తరలించినట్లు తెలిపారు. తేమ శాతం కోసం ఆదివారం ఉదయం వడ్లు నేర్పడానికి వెళ్లగా అక్కడ వడ్ల కుప్ప లేదని తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్ ద్వారా వడ్లను చోరీ చేసినట్లు అచ్చులు ఉన్నట్లు పేర్కొన్నారు. దీంతో దాదాపు రూ.75 వేల నష్టం వచ్చినట్లు రైతు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడ్లు చోరీ అవడం బాధకరంగా ఉందన్నారు. ఈ విషయాన్ని పొత్కపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చామన్నారు.

# 'తాటి'... ఆరోగ్యానికి మేటి

- ఎండాకాలంలో ఆరోగ్యానికి ఎంతో మేలు
- ఖని రోడ్ల పక్కన తాటి ముంజలకు భలే గిరాకీ



గోదావరిఖనిలో రోడ్డు పక్కన తాటి ముంజల విక్రయాలు

కోల్‌సిటీ, ఏప్రిల్ 28: ఎండాకాలం వచ్చిందంటే చాలు.. త్వరగా నీరసించడం.. వేడి వాతావరణానికి అలిసిపోవడం... ముఖాలపై చిన్న చిన్న మొటిమలు రావడం...విపరీతమైన చెమట సహజం. వీటి నుంచి ఉపశమనం పొందాలంటే తాటి ముంజలతోనే సరి. వేసవిలో గ్రామీణ ప్రాంతాల్లో లభించే తాటిముంజలు ఇప్పుడు నగరంలో ప్రధాన రహదారులపై కుప్పలుగా పోసి విక్రయిస్తున్నారు. గోదావరిఖని ప్రధాన జాతీయ రహదారి బస్టాండ్ ప్రాంతంలో రోడ్ల పక్కన వీటి విక్రయాలు ఊపందుకున్నాయి. తాటి ముంజలే కదా... వీటిలో ఏముంటుంది అని కొందరు నిర్లక్ష్యం చేస్తుంటారు. వాటి రహస్యం తెలిసిన వారు మాత్రం తప్పకుండా ఎండాకాలంలో తాటిముంజల రుచి చూస్తుంటారు. అలాంటి తాటిముంజలతో బోలెడన్ని లాభాలునాయి.

### ఆరోగ్యానికి ఎంతో మేలు...

తాటి చెట్టు నుంచి వచ్చే ఈ తాటి ముంజలు తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వైద్యులు చెబుతున్నారు. ఇవి శరీరానికి కావల్సినంత శక్తినిస్తాయి. వేసవిలో లభించే తాటిముంజులు శరీరానికి చలువనందిస్తాయి. ముఖంపై చిన్న చిన్న మొటిమల నుంచి కూడా ఇవి ఉపశమనం కలిగిస్తాయి. గరిష్ట వేడి వాతావరణం ఉంటుంది కాబట్టి ఎన్నిసార్లు నీళ్లు తాగిన పదే పదే దాహం వేస్తుంటుంది. ఇలాంటప్పుడు తాటి ముంజలను తినడం వల్ల శరీరానికి కావల్సిన మినరల్స్, చక్కెరలను ఇవి సమతుల్యం చేస్తాయి. వీటిలో అధిక మొత్తంలో ఉండే విటమిన్ బీ, ఐరన్, క్యాల్షియం శరీరానికి చాలా దోహదం చేస్తాయి. గర్భిణులకు కూడా ఎంతో ఉపకరిస్తుంది. గర్భదారణ సమయంలో కొంతమంది మహిళలకు ఏది తిన్నా జీర్ణం కాకపోవడం లాంటి సమస్యను ఎదుర్కొంటారు. అప్పుడు ముంజల్ని తినడం వల్ల జీర్ణ వ్యవస్థ చురుగ్గా పని చేయడంతోపాటు మలబద్ధకం, ఎసిడిటి లాంటి ఆరోగ్య సమస్యలను దరి చేరనీయకుండా కాపాడుతాయని చెబుతుంటారు. తాటి ముంజలో ఉండే ఏ,బీ,సీ విటమిన్లు, ఐరన్, జింక్ పాస్ఫరస్, పొటాషియం, అధిక మొత్తంలో నీరు ఉండడం వల్ల బరువును తగ్గించడంలో కూడా ఉపయోగపడుతాయి. శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. కాలేయ సంబంధ సమస్యలను కూడా తగ్గించి శరీరంలో ఉండే విష పదార్థాలను తొలగిస్తుంది. ఈ పండును ఎక్కువగా తినడం వల్ల క్యాన్సర్ల నుంచి కూడా దూరంగా ఉంచుతుంది. శరీరంలో గ్లూకోజ్ స్థాయిని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అయితే చాలా మంది ముంజలపై పొట్టులాగా ఉండే పై పొరను తీసేసి లోపలి గుజ్జులాంటి పదార్థం మాత్రమే తింటారు. అలా గాకుండా పొట్టులోనే అనేక రకాల పోషకాలు ఉంటాయి.వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడేవారు పొట్టుతో తినడం ఆరోగ్యానికి మంచిదని చెబుతున్నారు.



ఓటరు స్లిప్పులు పంపిణీ చేస్తున్న బీఎల్వోలు

## ఓటర్ స్లిప్పుల పంపిణీ

ముత్తారం, ఏప్రిల్ 28: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం ఓటర్ స్లిప్పులు పంపిణీ చేశారు. గతంలో ఓటు ఉన్న వారికి, నూతనంగా ఓటు హక్కు వచ్చిన సీరియల్ ప్రకారంగా బీల్వోలు ఇంటింటికీ తిరుగుతూ ఓటరు స్లిప్పులు పంపిణీ చేశారు. పోలింగ్ కేంద్రాల వివరాలను ఓటర్లకు వివరించారు. పోలింగ్ తేదీన ప్రతి ఒక్క ఓటరు తప్పకుండా స్లిప్పులు వెంట తీసుకొని వెళ్లాలని సూచించారు. ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఇక్కడ బీఎల్వోలు సత్యవతి, రెడ్డి రజిత, ధర్మలత, సుజాత, శోభ పాల్గొన్నారు.

## ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈపై ఫిర్యాదు

మంథని, ఏప్రిల్ 28: ఆర్‌డబ్ల్యూఎస్ ముత్తారం ఏఈ ప్రణవ్‌పై పెద్దపల్లి ఈఈ, మంథని డీఈలకు ఫిర్యాదు చేసినట్లు బీజేపీ నాయకుడు తీర్థాల కొమురెల్లి ఆదివారం వెల్లడించారు. ముత్తారం ఏఈగా విధులు నిర్వహిస్తున్న ప్రణవ్‌ను తన ఇంటికి మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ పెట్టాలని కోరగా రూ. 2వేలు లంచంగా తీసుకొని ఏడాది కాలం గడిచినా కనెక్షన్ పెట్టడం లేదన్నారు. నల్లా కనెక్షన్ ఎప్పుడు పెడుతారు అని అడిగితే సీసీ రోడ్డును చీల్చి నల్లా పెట్టాలని, అలా చేస్తే నీ మీద, నా మీద ఇద్దరిపై కేసులు అవుతాయని బెదిరిస్తున్నాడన్నారు. నల్లా కనెక్షన్‌కు డబ్బులు డిమాండ్ చేయడమే కాకుండా బెదిరిస్తున్న ఏఈపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఫిర్యాదు చేశానన్నారు.

# బీఆర్ఎస్ గడప గడపకూ ప్రచారం

- కొప్పుల ఈశ్వర్‌ను ఎంపీగా గెలిపించాలని అభ్యర్థన



కమాన్‌పూర్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ధర్మారం :సాయంపేటలో దివ్యాంగుడిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కమాన్‌పూర్, ఏప్రిల్ 28: పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ఆ పార్టీల నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. మండలంలోని పెంచికల్‌పేటలో బీఆర్ఎస్ గడప గడపకూ ప్రచారం చేపట్టారు. పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు ఓటు వేసి గెలిపించాలని గ్రామస్తులను కోరారు. అబద్ధపు ప్రచారాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్.. మోసాలను ఎండగట్టేందుకు ప్రశ్నించే గొంతుక బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనం దరిపై ఉందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వాయిదాలు వేయడంలో ఆంతర్యం ఏమిటో ప్రజలలు అర్థం చేసుకోవాలన్నారు. రైతుబంధు, రైతు రుణమాఫీ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆగం చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాచకొండ లక్ష్మి, వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్, నాయకులు బొమ్మగాని అనిల్, పొన్నం రాజేశ్వరి, మేకల సంపత్, గుర్రం లక్ష్మీమల్లు, కొండ వెంకటేశ్, నీలం సరిత, ఇటవేన కొమురమ్మ, తాటికొండ శంకర్, సాయికుమార్, రాచకొండ రవి, నీలం శ్రీనివాస్, కొమురయ్య, బొల్లపల్లి శంకర్, ఎద్దు రాజయ్య, పల్లె నారాయణ, మల్లేశ్, కొలిపాక శంకర్, ఆకనపల్లి సుధాకర్, పవన్ కల్యాణ్, శ్రీనివాస్, తోట రాజ్‌కుమార్, వెంకటి, నర్సయ్య, శ్రీధర్, చింతల నారాయణ, శిలారపు కుమార్ ఉన్నారు.

### కొప్పులకు మద్దతుగా ప్రచారం

ధర్మారం,ఏప్రిల్28: సాయంపేటలో పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దుతగా ఆ పార్టీ నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. గ్రామాల్లో వారు ఇంటింటా ప్రచారం చేశారు. ఉపాధి కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలను కోరారు. ఈశ్వర్ ఎమ్మెల్యేగా, మంత్రిగా చేసిన అభివృద్ధి పనులను వారు వివరించారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్లు ముత్యాల బలరాంరెడ్డి,నోముల వెంకట్‌రెడ్డి,పార్టీ సీనియర్ నేత పూస్కూరు జితేందర్‌రావు, ఏఎంసీ మాజీ చైర్మన్‌లు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి,గుర్రం మోహన్ రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ గూడూరి లక్ష్మణ్,పార్టీ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్,పార్టీ అనుబంధ మహిళ అధ్యక్షురాలు గుజ్జేటి కనకలక్ష్మీ,నాయకులు ఆవుల శ్రీనివాస్, అవుల వేణు,కాంపల్లి అపర్ణ,మర్రి మమత, ఆ గ్రామ శాఖ అధ్యక్షుడు బొలిశెట్టి సుధాకర్, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులను ముంచిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

- పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటిచందర్



మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్

పాలకుర్తి, ఏప్రిల్28: రైతులకు కల్లబొల్లి వాగ్దానాలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటిచందర్ పిలుపునిచ్చారు. పాలకుర్తి మండలంలోని జయ్యారం, గుడిపల్లి గ్రామాల్లో ఆదివారం ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతుబంధు పెంచుతాం, రూ . 2 లక్షల రుణమాఫీ చేస్తాం, రూ.500 బోనస్ ఇస్తాం, కల్యాణలక్ష్మికి తులం బంగారం ఇస్తామని అడ్డగోలు వాగ్ధానాలు చేసిన కాంగ్రెస్ నాయకులను తరిమికొట్టాలని, మండుటెండల్లో రైతులు పడుతున్న గోసను పట్టించుకునే నాథుడు లేడని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్ద కాలం కేసీఆర్ నీడలో రైతులు ఎంతో సంబురంగా ఉన్నాన్నారు. సమయానికి రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ, కల్యాణలక్ష్మి సాయం అందాయని చెప్పారు. పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసినట్లు గుర్తు చేశారు.మండువేసవిలో గ్రామాల్లో చెరువులు మత్తళ్లు దుంకాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ముందుచూపు లేకపోవడం మూలంగా యాసంగలో వందల ఎకరాల్లో పంట లు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల మళ్లీ రాజు కావాలంటే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి గుణపాఠం చేప్పాలి, కారుగుర్తుకు ఓటు వేసి, కొప్పుల ఈశ్వర్‌ను బారీ మేజార్టీతో గెలిపించాలని కోరారు. వైస్‌ఎంపీపీ ఎర్రంస్వామి, తాజామాజీ సర్పంచ్‌లు కొప్పురాజేశం, చింతకింది సత్యనారాయణ, పున్నంసాగర్, ఐలేష్‌యాదవ్, మదన్‌మోహన్‌రావు, రాజేశం పాల్గొన్నారు.

## ఇంటి నుంచి అదృశ్యమై.. కుంటలో శవమై తేలిన యువకుడు



అనిల్ (ఫైల్)

ధర్మారం,ఏప్రిల్28: మతి స్థిమితం లేని ఓ యువకుడు ఇంటి నుంచి బయటకు వెళ్లగా, కుంటలో శవమై తేలాడు. ఈ ఘటన ధర్మారంలో చోటుచేసుకుంది. మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బానోతు అనిల్ (26) ఊరకుంటలో ప్రమాదవశాత్తు జారిపడి మరణించాడు. స్థానిక ఎస్ఐ టీ సత్య నారాయణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కొత్తపల్లి గ్రామానికి చెందిన బానోతు చిన్నమ్మ-దేవ్యా నాయక్ దంపతులకు కూతురు,కొడుకు ఉన్నారు. కొడుకు అనిల్‌కు చిన్ననాటి నుంచి మతి స్థిమితం సరిగా లేదు. అనిల్ శనివారం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. అతని కోసం వెతుకగా ఆచూకీ దొరకలేదు. అనిల్ ధర్మారం మండల కేంద్రంలోని ఊరకుంట వద్దకు బహిర్భూమికి వెళ్లి కాలు జారి పడ్డాడు. ఈత రాకపోవటంతో అనిల్ నీట మునిగి మరణించాడు. కుంటలో తేలిన మృత దేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ సంఘటన సమాచారం తెలుసుకున్న ఎస్ఐ సత్యనారాయణ కుంటలోనుంచి మృత దేహాన్ని బయటకు తీయించారు. మృతుడు అనిల్‌గా గుర్తించారు. కాగా ఒక్కాగానొక్క కొడుకు మరణంతో అనిల్ శవాన్ని చూసి అతని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. మృతుడి తల్లి చిన్నమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## యువకుడి వ్యక్తి ఆత్మహత్య

పెద్దపల్లిరూరల్, ఏప్రిల్28: పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామానికి చెందిన పిట్టల కొమురయ్య(26) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు బసంత్‌నగర్ ఎస్ఐ స్వామి తెలిపారు. కొమురయ్య గత కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. కుటుంబసభ్యులు మద్యపానం మానేయాలని చెప్పినప్పటికి వినకుండా మనస్థాపం చెందిన కొమురయ్య శనివారం రాత్రి తాగిన మైకంలో పురుగుల మందు తాగాడు ఇది గమనించిన కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం దవఖానకు తరలించి వైద్యం చేయిస్తుండగా మృతి చెందినట్లు భార్య భాగ్యలక్ష్మి ఫర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ స్వామి పేర్కొన్నారు. మృతునికి భార్యతో పాటు మూడేళ్ల పాప ఉంది.

## వైభంగా పోచమ్మ భోనాలు

సుల్తానాబాద్,ఏప్రిల్ 28: మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామంలో పద్మశాలి పెగడ వంశీయులు పోచమ్మ బోనాలను అంగరంగా వైభవంగా నిర్వహించారు. పెగడ వంశీయుల ఆరాధ్య దైవమైన ఎల్లమ్మ తల్లి పట్నాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం పోచమ్మ భోనాలను నిర్వహించారు. ఉదయం ఇంటికో భోనంతో పురవ వీధిల గుండా డప్పుచప్పులు, బైండ్ల పూజారుల ఆటపాటలతో ఉత్సాహంగా సాగింది. పోచమ్మ బోనాలను ఎల్లమ్మ తల్లి దేవాలయం నుంచి తలపై భోనాతో ఉరేగింపుగా బయలు దేని నూతనంగా ఏర్పాటు చేసిన నాభి శీల బొడ్రాయి నుండి పోచమ్మ దేవాలయానికి చేరుకున్నారు. దేవాలయంలో బైండ్ల పూజారులు పట్నం వేసి వేడుకలను నిర్వహించారు. అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పెగడ వంశీయులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.



ధర్మారం : కొత్తూరు విద్యాభారతి పూర్వ విద్యార్థులు



ఫర్టిలైజర్ సిటీ : రాజరాజేశ్వర హైస్కూల్ పూర్వ విద్యార్థులు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 28: పట్టణంలోని జవహర్‌నగర్ శ్రీ రాజరాజేశ్వర హైస్కూల్ 1995-96 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఓ హోటల్‌లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. చదువుకున్న రోజుల్లోని మధుర క్షణాలను గుర్తుచేసుకున్నారు. తమకు చదవు చెప్పిన గురువులకు సన్మానించారు. శ్రీరామ విద్యానికేతన్ ఉన్నత పాఠశాల 1999-2000 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు కూడా పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఇక్కడ పాఠశాల కరస్పాడెంట్ సూర్యదేవ వెంకటేశ్వరరావు, హెచ్‌ఎం జ్యోతి, ఉపాధ్యాయులు స్వరూప్‌చంద్, పూర్వ విద్యార్థులు ఉన్నారు.

ధర్మారం,ఏప్రిల్28: కొత్తూరులోని విద్యాభారతి ఉన్నత పాఠశాల 2000-2001 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. అప్పటి స్నేహితులను మళ్లీ కలవడంతో వారు ఆనందాన్ని పంచుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులను సన్మాచించారు. కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకుడు,హెచ్‌ఎం గోనె లక్ష్మీనారాయణ, పూర్వ గురువులు గన్ను సత్యనారాయణ రెడ్డి, నూతి నరసింహాచారి, నూతి మల్లయ్య, గుండా రత్నాకర్ రెడ్డి, రొడ్డ ఉపేందర్, సంభోజీ రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న ఆలయంలో భక్తుల సందడి

ఓదెల, ఏప్రిల్ 28: ఓదెల మల్లికార్జునస్వామి ఆలయంలో ఆదివారం భక్తులతో సందడి నెలకొంది. ఉగాది పర్వదినం నుంచి మల్లన్న జాతర ప్రారంభం కావడం, ప్రస్తుతం విద్యా సంస్థలకు సెలవులు కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో జాతరకు తరలి వచ్చారు. వివిధ దూర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు, వాహనాలు, రైళ్ల ద్వారా ఆలయానికి ఉదయాన్నే చేరుకున్నారు. ఇక్కడ స్వామి వారికి పట్నాలు వేసి, బోనాలతో మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కల్గకుండా ఆలయ సిబ్బంది తగిన ఏర్పాట్లు చేశారు.



ఆలయంలో పట్నాలు వేస్తున్న భక్తులు